ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 22.12.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ శీతాకాల విడిది ముగించుకుని బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి కొద్దిసేపటి క్రితం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.
2. భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చేందుకు రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే వేదిక మీదకు వచ్చే విధంగా భూభారతి పోర్టల్ తో అనుసంధానం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.
3. రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి పనిచేశాయని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు.
4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని, ఏడు జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికను వాతావరణ కేంద్రం జారీచేసింది.

రాష్ట్రపతి

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ శీతాకాల విడిది ముగించుకుని ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఈ నెల 17 నుంచి ఆమె విడిది చేశారు. గవర్నర్ జీష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి రాష్ట్రపతికి హకీంపేట విమానాశ్రయంలో వీడ్కోలు పలికారు. ఆరు రోజుల పర్యటనలో రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల ఛైర్ పర్సన్ ల జాతీయ సదస్సు ను ప్రారంభించటంతో పాటు, భారతీయ శాంతి మార్గాల వారసత్వంపై ఒక సదస్సును కూడా రాష్ట్రపతి ప్రారంభించారు. పలువురు మంత్రులు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఇంకా పలువురు ఉన్నతాధికారులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

MSL

పొంగులేటి

భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చేందుకు రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి భూభారతి పోర్టల్ తో అనుసంధానం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే నెలలో ఆధునీకరించిన ఈ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈరోజు మంత్రి నాంపల్లిలోని సి.సి.ఎల్.ఎ. కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ పరిపాలనకు కేంద్రమైన సిసిఎల్ ఎ కార్యాలయం నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగానిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయాలు ఒకే మోడల్గా ఉండాలని ఇందుకు సంబంధించిన డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఒక్క క్లిక్తో రైతుకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం.. ఆధార్ నెంబర్తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే లభిస్తుందన్నారు. క్రయ విక్రయదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి సర్వే నెంబర్కు మ్యాప్ ను రూపొందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు.

జీఎస్

కైట్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ లో వచ్చే నెల 13వ తేదీ నుంచి నిర్వహించనున్న పతంగుల పండుగ (కైట్ ఫెస్టివల్) ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈరోజు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్షను ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు.

జీఎస్

ప్రమాణం

రాష్ట్రంలో ఇటీవల ఎన్నికైన కొత్త సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల పదవీ ప్రమాణస్వీకారం ఈరోజు ఉదయం నుంచి కొనసాగుతోంది. ఈ మేరకు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 11, 14, 17 తేదీల్లో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి.

జిఎస్

పంచాయతీలు

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. రెండేళ్లుగా ప్రత్యేకాధి కారుల పాలనలో ఉన్న గ్రామాల్లో సర్పంచులకు పాలనపగ్గాలు అందజేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఈ రోజు ఘనంగా జరిగాయి.

ఆసిఫాబాద్ జిల్లాలో సర్పంచ్లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు.

నల్లగొండ జిల్లాలో కొత్త సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు ఈరోజు పదవీ బాధ్యతలు స్వీకరించారు.

వికారాబాద్ జిల్లాలో 594 మంది సర్పంచులు, ఉప సర్పంచ్ లు, 5వేల 33 మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

వనపర్తి జిల్లాలో 268 సర్పంచుల ప్రమాణ స్వీకరోత్సవాలు కొనసాగుతున్నాయి.

నాగర్‌కర్నూల్ జిల్లాలో 460 మంది సర్పంచులు.. ప్రత్యేక అధికారుల నుంచి పదవీ బాధ్యతలు స్వీకరించారు.

పీటీసీలు రాజన్న సిరిసిల్ల, యాదాద్రి, అసిఫాబాద్, నల్లగొండ,నాగర్ కర్నూల్

స్ట్రింగర్ వికారాబాద్

DPD

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పబ్లికేషన్స్ డివిజన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ భూపేంద్ర కైంతోలా హైదరాబాద్ లోని ప్రచురణల విభాగం కార్యాలయంలో నాలెడ్జ్ కార్నర్ ను ప్రారంభించారు. DPD ప్రచురిస్తున్న పుస్తకాలు అందరికీ అందుబాటులో ఉండాలనీ, నాలెడ్జ్ కార్నర్ అందుకు దోహదపడుతుందనీ చెప్పారు.

(Soundbyte- PrDG)

ఈ సందర్భంగా ఆయన సమాచార ప్రసారా శాఖ IIS అధికారులతో సమావేశం అయ్యారు.

MSL

జూపల్లి

రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి పనిచేశాయని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా మూడింట ఒక వంతు

సీట్లు కూడా గెలవలేకపోయాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనకు రెఫరెండమని స్వయంగా తారక రామారావు పేర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. ఈరోజు హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ బలహీనపడిందని, పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవాలనే విషయం కేసీఆర్‌కు అర్థమైందని అన్నారు.

జీఎస్

హరీష్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ శాసన సభ్యుడు హరీష్ రావు విమర్శించారు. ఈరోజు హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. హుందాగా వ్యవహరించడం లేదన్నారు. రైతు భరోసా పథకంలో అనేక లోపాలు ఉన్నాయని, పెట్టుబడి సాయం అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు.

డెస్క్

సర్వీస్

ఇండియన్ పోస్ట్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్ అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ సర్వీస్ తన 51వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈరోజు న్యూఢిల్లీలో సంచార్ లేఖ దివస్‌గా జరుపుకుంది. కమ్యూనికేషన్ అకౌంట్స్ కంట్రోలర్ జనరల్ వందన గుప్తా ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, గడిచిన ఐదు దశాబ్దాలుగా టెలికమ్యూనికేషన్, పోస్టల్ సర్వీస్ సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా, కమ్యూనికేషన్ ఫైనాన్స్ సమ్మిట్ నిర్వహించారు.

ఎన్ఎస్డీ

ధాన్యం

ధాన్యం సేకరణ ఓ యజ్ఞం వంటిదని, శ్రద్ధ, చిత్త శుద్ధి. అంకిత భావంతో రైతులకు సేవ చేసే ఓ గొప్ప అవకాశం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. ఈ ఉదయం ఆయన నల్గొండ జిల్లా కోరటికల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. పారదర్శకంగా ధాన్యం సేకరణ చేయాలని ఐ కే పి సెంటర్ నిర్వాహకులకు సూచించారు.

పీఎస్

వాతావరణం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది. వచ్చే రెండు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈమేరకు ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మాల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీచేసింది.

పీఎస్

డీజీపీ అదాలత్

రాష్ట్రంలో నిన్న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో భారీగా కేసులు పరిష్కారమయ్యాయని రాష్ట్ర ఇంచార్జ్ పోలీసు డైరెక్టర్ జనరల్ మహేష్ ఎం.భగవత్ తెలిపారు. మొత్తం ఒక లక్షా 5 వేల 182 కంపౌండబుల్ కేసులు పరిష్కరించబడ్డాయన్నారు. వీటిలో 14 వేల 108 ఎఫ్ఐఆర్ కేసులు, 55 వేల 497 ఈ–పెట్టీ కేసులు, 31 వేల 599 మోటారు వాహన చట్టం కేసులు, అలాగే 3వేల 763 సైబర్ నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నాయి. సైబర్ నేరాల బాధితులకు సుమారు పంతొమ్మిదిన్నర కోట్ల రూపాయలు తిరిగి అందించారు. లోక్

అదాలత్‌లో మెరుగైన పనితీరు కనబరిచిన విభాగాల్లో రాచకొండ, హైదరాబాద్, నల్గొండ, సైబరాబాద్, గద్వాల యూనిట్లు ముందంజలో నిలిచాయి.

పీఎన్

లోక్ అదాలత్ లు

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నిన్న జాతీయ లోక్ అదాలత్ లు నిర్వహించారు. నల్లగొండ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిన్న జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్రంలోనే అత్యధికంగా 48వేల 388 పెండింగ్, ప్రి-లిటిగేషన్ కేసులు పరిష్కరమయ్యాయి అని జిల్లా జడ్జి నాగరాజు తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్టుల్లో 7వేల 233 కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు.

వరంగల్,హన్మకొండ జిల్లాలలో జాతీయ లోక్ అదాలత్ లో 12వేల 158 కేసులను పరిష్కరించినట్లు రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు డాక్టర్ కే పట్టాభి రామారావు, వీబి నిర్మల గీతాంబ తెలిపారు.

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా జరిగిన లోక్ అదాలత్ లో 3వేల 700 కేసులను పరిష్కరించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 17వేల 724 కేసులు పరిష్కారం అయ్యాయయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ తెలిపారు. జగిత్యాల జిల్లాలో లోక్ అదాలత్ లలో 2వేల 10 కేసులు పరిష్కారమయ్యాయి.

జనగాం కోర్టులో నిన్న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 3వేల 516 కేసులు పరిష్కరించారు.

పీటీసీలు భద్రాద్రి, వరంగల్, మంచిర్యాల, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల, జనగాం